## నర్సింహారావుకు ఎంపీ వద్దిరాజు నివాళులు



4

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
సోమవారం 23 డిసెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

**ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు**

**ముఖ్య అతిథిగా హాజరైన జావేద్**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు





# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి..

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

4



## ఘనంగా జననేత వడ్డెబోయిన జన్మదిన వేడుకలు...



- 25వ డివిజన్ లో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు...
- విద్యార్థులకు ప్యాడ్లు, నోట్ పుస్తకాలు పంపిణీ...
- పలుచోట్ల కెక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు

4

## అమిత్ షాను భర్తరఫ్ చేయాలి..

- ఖమ్మంలో అఖిలపక్ష పార్టీల నిరసన ప్రదర్శన

3



## కలెక్టరేట్ లో జి. వెంకటస్వామి వర్ధంతి




ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా దేశానికి సేవలు అందించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

(మొదటిపేజీ తరువాయి..)

నమ్మిద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతీకగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో



ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటెముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహ మూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారా యణ, ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కే కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్, వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజావత్ సక్రు, పాషా, పాల్గొన్నారు.

# మినహాయింపు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

- నేడు కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా జయప్రదం చేయండి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

వైరా టౌన్, కెరటం న్యూస్

ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరి ంచుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 23 సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు.



ఆదివారం రైతు సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ కోసం రైతు ధర్నా జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలం గాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ ఖమ్మం జిల్లా లో లక్ష మంది రైతులకు పైగా పూర్తి కాలేదు అని అన్నారు, మూడు విడతలుగా జరిగిన రుణమాఫీ తర్వాత 31 రకాల టెక్నికల్ సమస్యలు తో రుణమాఫీ కాలేదు అని ప్రకటిం చిన ప్రభుత్వం కేవలం రేషన్ కార్డు లేని రైతు కుటుంబం నిర్ధరాణ చేసి వారికి మాత్రమే నాలు గో విడత రుణమాఫీ జాబితాలో పేర్ల విడుదల చేశారు అని ఇతర సమస్యలు పరిష్కారం చేయకుండా రుణమాఫీ పూర్తి చేయడం సాధ్యం కాదని అన్నారు, ఖమ్మం జిల్లా లో ఏలాంటి మినహాయింపు లేకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా లో రైతులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, శ్రీనివాస్, రాజేంద్ర, రాజేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలి...

- రైతు సంఘం జాతీయ నాయకులు నల్లమల



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశం లో రైతు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించి ఆ ధరలకు చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ ఖనౌరీ బోర్డర్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల చేస్తున్న ఆమరణ దీక్ష 26 వ రోజుకు చేరుకుంది. 70 సంవత్సరాల వయో భారం తో ఉన్న జగ్జీత్ సింగ్ దేశానికి అన్నం పెట్టే రైతుల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడుతుంటే పాలకులు ఎందుకు స్పందించడం లేదని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీసం పార్లమెంట్ లో చర్చ కూడా రావడం లేదనీ, మానవత్వం మంట కలిసి పోతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మా రైతుల కోసం ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దల్లేవాల ప్రాణానికి ప్రమాదం ఉందనీ, ఇప్పటికే ఆయన గుండెకు బైపాస్ సర్జరీ జరిగింది. ఇప్పటి కైనా ప్రధాని మోదీ ఎన్నికలకు ముందు ఈ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి చేసిన వాగ్దానాన్ని నెరవేర్చి జగ్జీత్ సింగ్ ప్రాణాన్ని కాపాడాలని నల్లమల వెంకటేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో....95 మందికి కృతిమ పాదాలు పంపిణీ






నల్గొండ టౌన్, కెరటం న్యూస్

పేద, బడుగు, బలహీన వర్గాలకు చేయూత అందించడం లో రోటరీ క్లబ్ ముందంజలో ఉంది అనడంలో ఎలాంటి సందేహాలు అవసరం లేదు మరి. ఆదివారం నల్గొండ లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ బాధ్యులు పసుమర్తి రంగారావు, బి సుధాకర్ ఆధ్వర్యంలో 95 మందికి కృతిమ పాదాలు పంపిణీ చేశారు. ఈ కృతిమ పాదాలను ఈకం యుఎస్ ఏ స్వచ్ఛంద సంస్థ సమకూర్చారని రంగారావు, సుధాకర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ కావాలనే ఆశయం తో పని చేస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ప్రెసిడెంట్ నల్లమోతు రవీందర్ నాథ్ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను భర్తరఫ్ చేయాలి..

- **ఖమ్మంలో అఖిలపక్ష పార్టీల నిరసన ప్రదర్శన**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను అఖిలపక్ష పార్టీలు ఖండిరచాయి. పార్లమెంటులో అమిత్ షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని, ఆయన వైఖరి రాజ్యాంగ విరుద్ధమని , ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఖమ్మంలోని ధర్నా చౌక్ నుండి జిల్లా పరిషత్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం జరిగిన నిరసన సభలో సిపిఎం, సిపిఐ, కాంగ్రేస్, యం.యల్. మాస్ ల్కెన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య, ఎస్.డి.హూస్సే న్‌లు మాట్లడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్‌షా హోంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు,





మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయప డ్డారు. రాజకీయాల కోసం ఏది పడితే అది రాజ్యాంగ సభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్ర్యం, సామాజిక మార్పుకు ప్రతీక అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని, దాని ఆనవాళ్ళు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితు లు, మైనార్టీలు, ప్రశ్నించే వారిని అణచివేస్తూ హిందూత్వ విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి, అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తుగూడదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిరచాలన్నారు. రాబోయే కాలంలో దళితులు, బహుజనులు, మైనార్టీలు, ప్రశ్నించేవారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సిపిఐ నాయకులు దండి సురేష్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, ఎం.ఎల్.మాస్ ల్కెన్ నాయకులు ఆవుల అశోక్, ర%ఖు%ల్నీ, ఎం.సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెరుగు సత్యనారాయణ, సిఐటియు నాయకురాలు పిన్నింటి రమ్య, ఖమ్మం 1టౌన్ కార్యదర్శి ఎస్.కె.నాగుల్‌మీరా, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈరోజు సెమీ క్రిస్మస్ సంబరాలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జావిద్ భాయ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు వేజెండ్ల సాయి కుమార్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్ ఖమ్మం యూత్ ఆర్కే వైరా అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సత్యం ( నిప్పు) యువజన నాయకులు వీర తదితరులు పాల్గొన్నారు క్రిస్మస్ సోదరులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేసినారు.

## స్వామి రమేష్ తండ్రికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘన నివాళి

- **స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరామర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. స్వామి రమేష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, షేక్ ఖాజామీయా, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- **అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**

**వైరా టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, కాంగ్రెస్ వైరా మండలం అద్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వైరా రింగ్ రోడ్డు సెంటర్లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అద్యక్షతన జరిగిన సభలో అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని సవరించాలని, మను ధర్మాన్ని అమలు చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని, రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను బిజెపి కాలరాస్తుందని, అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తూ కార్పొరేట్ సేవలో బిజెపి మునిగి పోయిందని విమర్శించారు. ప్రజా సమస్యల ఎజెండాను పక్కదారి పట్టించే విధంగా విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తూ కుల మతాల మధ్య కొట్లాటలు సృష్టిస్తూ దేశ



ప్రజల ఐక్యతను దెబ్బ తీస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ప్రమాణం చేసి పదవి అనుభవిస్తూ, అలాంటి గొప్ప మహానుభావున్ని అవమానించడం, అవహేళన చేయడం బిజెపి కుటిల రాజనీతికి నిదర్శనం అన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని కోరారు. మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలకు కారకుడైన అమిత్ షా ను వెంటనే భర్త రఫ్ చేసి మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి యలదండి బాబు, కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, సిపిఐ నాయకులు గారపాటి అశోక్, సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, తోట నాగేశ్వరరావు, వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, పారుపల్లి కృష్ణారావు, గుడిమెట్ల రజిత, బాజోజు రమణ, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి:సీపీఎం



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా కు బుద్ధి చెప్పాలి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము. మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్య ంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్నం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము మాట్లాడుతూ మణిపూర్ అనే ప్రాంతాన్ని రక్షించుకునే ఆధ్వర్యంలో నిరసనగా మరి ఏనాడు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగినటువంటి దాడి చేసే విధంగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ భవనం దగ్గర బిజెపి వాళ్లకు మెజారిటీ తగ్గిన తరువాత దేశంలో అధికారం మొత్తం మాదే అనే ధోరణిలో ఉందని ఏనాడు కూడా దేశ చరిత్రలో చూడలేదన్నా రు రాహుల్ గాంధీ లాంటి వారిని కూడా కేసులు పెట్టి జైలుకు పంపాలని జమిలి ఎన్నికలు పెట్టి మళ్లీ అధికారంలో రావడం కోసం ఆంధ్ర పాలిత ప్రాంతీయ పార్టీలను అడ్డుపెట్టుకొని నరేంద్ర మోడీ ఆడుతున్న నాటకం అన్నారు నరేంద్ర మోడీ నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వలన రిజర్వేషన్ ప్రకారం కొంతమంది పదవుల్లో ఉంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వత్సవాయి రాములు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము నమ్మక కృష్ణమూర్తి రౌతు అప్పారావు దేశ బోయిన ఉపేందర్ గడ్డం కోటేశ్వరరావు గడ్డం రమణ నక్కన బోయిన శాంతారావు పాల్గొన్నారు.

## నర్సింహారావుకు ఎంపీ వద్దిరాజు నివాళులు





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్లలో సమీప బంధువు స్వర్గీయ విన్నకోట నర్సింహారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంపీ రవిచంద్ర కోడలు వద్దిరాజు అనీల రెండవ పెద్ద నాన్న నర్సింహా రావు శనివారం ఉదయం స్వర్గస్తులయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కుమారుడు నిఖిల్ చంద్ర, కోడలు అనీల, కూతురు డాక్టర్ గంగుల గంగాభవానిలతో కలిసి ఆదివారం బాపట్ల విన్నకోట వీధిలోని నర్సింహారావు నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నర్సింహారా వు సహకార శాఖ ఆడిటింగ్ విభాగంలో సీనియర్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు.ఎంపీ రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి నర్సింహారావు పార్థివదేహాన్ని ఉంచిన పాడే మోస్తూ అంతిమయాత్రలో కడదాక పాల్గొన్నారు.ఎంపీ వద్దిరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వర్గీయ నర్సింహారావు సతీమణి ప్రమీల, కుమారులు రాజేష్, అరవింద్,కోడళ్లు లక్ష్మీ, సరోజిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అమిత్ షా ను మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి




**రఘునాథపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

కేంద్ర హెూంశాఖా హెరీదాలో ఉంటూ చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్ షా అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ లో చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్ని సిపిఐ (ఎం), కాంగ్రెస్, సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ రఘునాథపాలెం మండల కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రఘునాథపాలెం స్టేజి వద్దగల ఆపిల్ సెంటర్లో అఖిల పక్ష పార్టీల కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు ఆవుల మంగతాయి, ఎస్. నవీన్ రెడ్డి, పాక్ డోత్ దీపక్ నాయక్ లు మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు తో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. దేశాన్ని మనువాదం వైపు నడిపించే ఈ చర్యను దేశ ప్రజలు ప్రజాతంత్ర వాదులు తిప్పి కొట్టాలని అన్నారు. కేంద్ర హెూంశాఖ మంత్రిగా కొనసాగడానికి అమిత్ షా కు ఏ మాత్రం అర్హుడు కాదన్నారు. తక్షణమే కేంద్ర హెూమ్ శాఖ నుంచి షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీలకు చెందిన నాయకులు కే లోతు లక్ష్మణ్, బండి నాగేశ్వరావు, షేక్ మదర్ సాహెబ్, నరసయ్య, గూగుల్త్ కుమార్, దారావత లక్ష్మణ్, దేవ్ సింగ్, కోటేష్ నాయక్, రాము, బుచి బాబు, రామ్మూర్తి, కూచిపూడి నరేష్,మంగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక సింగరేణి..

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు



జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

# ఘనంగా జననేత వడ్డెబోయిన జన్మదిన వేడుకలు...

- **25వ డివిజన్ లో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు...**
- **విద్యార్థులకు ప్యాడ్లు, నోట్ పుస్తకాలు పంపిణీ...**
- **పలుచోట్ల కెక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు**







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 25 వ డివిజన్ మాజీ కార్పొరేటర్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వడ్డెబోయిన నరసింహారావు 60 వ జన్మదినం సందర్భంగా డివిజన్ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజా నాయకునిగా 25వ డివిజన్లో పలుమార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా తిరుగులేని విజయాలను నమోదు చేసుకుని ప్రజానాయకునిగా పేరు సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఓబీసీ సెల్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అన్నదాన కార్యక్రమాలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు అందజేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 163 మంది విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, కంబాక్స్ అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ.. తన పుట్టిన రోజు న ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉంది, ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి డివిజన్ కమిటీ సభ్యులకు నా యొక్క హృదయ పూర్వక నమస్కారాలు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, దాసరి పూర్ణ, నాగిశెట్టి రాధాకృష్ణ, నగర



కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాస్, వడ్డే బోయిన శంకర్, రాకుండే కృష్ణ, కాజా, కందికొండ శీను, రామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగిశెట్టి శీను, లక్ష్మణ్, ఎలగందుల శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి, వెంకన్న నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కంపూడి నాగభూషణం, నరేష్, బొడ్డు మధు, మూర్తి గుజ్జర్ రవి, ముదులాగర్ శ్రీనివాస్, గోజే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**అఖిలపక్షం డిమాండ్**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ భారత ప్రజలకు దళిత గిరిజన బహుజన పేద మహిళ నా హక్కుల కోసం నిరంతరం పోరాడి వారికి అండగా నిలిచిన మహనీయుని



అవమానపరచడం అంటే భారత ప్రజలను అవమానపరిచినట్టేనని అన్నారు. మనువాద భావజాలంతో కళ్ళు మూసుకుపోయిన అమిత్ షాకు భారత రాజ్యాంగం అన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు చెప్పిన ఇష్టం ఉండదని అందుకే అంబేద్కర్ను అవమాన పరుస్తూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని దీని ప్రజలంతా గమనించి తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు సిపిఎం పార్టీ నుండి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీల నరసింహారావు మందా సైదులు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ మాజీ పట్టణ కార్యదర్శి మండవ పనింద్రకుమారి కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా వేణు రంగా హనుమంతరావు అద్దంకి రవి కర్నాటి రామారావు అద్దంకి రవి దుంప వెంకటేశ్వర్ రెడ్డి నిడమానూరు వంశీకృష్ణ చిలువేరు బుచ్చి రామయ్య ధారా బాలరాజు చిట్టిబాబు సిపిఐ నాయకులు ఓట్ల కొండలరావు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ చావా వెంకటేశ్వరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి: మంత్రి తుమ్మల





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు గారు నాయకులు సాధు రమేష్ రెడ్డి గారు, పాలెపు వెంకటరమణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి రావు 19వ వర్ధంతి

**కారేపల్లి కెరటం న్యూస్**

సింగరేణి మండల కేంద్రంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు 19వ వర్ధంతిని ఆదివారం పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పివి రావు స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సోమందల రాములు మాల మహానాడు జెండాని ఆవిష్కరించడం జరిగింది తలారి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఆనాడు ఐఏఎస్ గా ఉండి ఎస్సీలను విడదీసి పాలించే ప్రయత్నం



చేస్తున్నారని తన జాబుకు రిజైన్ చేసి మాల మహానాడు నామకరణం చేసి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది. ఈ పోరాటంలో తన ప్రాణాలను సైతం అర్పించడం జరిగింది అలాంటి గొప్ప నాయకుడికి ఈరోజు నివాళులు అర్పించడం ఎంతో బాధాకరం అని తన కుటుంబం సైతం వదులుకొని పోరాటాలు చేశారు. కావున వారికి జోహార్లు అర్పిస్తూ ఉన్నానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు పొక్కిలీ యుగంధర్, తులసి మొగ్గ శ్రీరాములు, సోమందుల నాగరాజు, మేదరి టోనీ, గేటు కారేపల్లి గ్రామ శాఖ నాయకులు కందుల సామేలు, తడికమల్ల వెంగయ్య, నందనూరి సురేష్ తొగర రమేష్, పప్పుల నిర్మల, సోమందుల వెంకటేశ్వర్లు, తోగర శ్రీను, రాంబాబు, చెవుల అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడి కృష్ణను పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

కాంగ్రెస్ పార్టీకి చిరకాలంగా సేవలందించి పార్టీలో అనేక పదవులు చేపట్టి ఎన్ని ఆటుపోటులు వచ్చినా పార్టీని వీడకుండా నిబద్ధతగల నాయకుడిగా పేరుపొందిన చిన్న నల్లబల్లి గ్రామానికి చెందిన కోడి కృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటికే పరిమితం కాగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చిన్న నల్లబెల్లి గ్రామంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హాజరైన సందర్భంగా కోడి కృష్ణ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు సమయానికి మందులు వాడుతూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. మీలాంటి సీనియర్ నాయకుల సూచనలు సలహాలు పార్టీకి ఎంతైనా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లంకా శ్రీనివాసరావు ( అబ్బులు,) మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ) పాయం వెంకటేష్ కుంజ శ్రీనివాస్ రావు, తోట రమేష్ కనితి సమ్మయ్య కోడి చంటి, లంక శివ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

- **మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**



త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయనున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఆదివారం భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ లో ఏర్పాటుచేసిన జాక్టో ముఖ్య కార్యకర్తల సమావేశం లో, గిరిజన అభ్యుదయ భవనంలోజరిగిన గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ ,వరంగల్ ,ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి జాక్టో(ఉపాధ్యాయ సంయుక్త కార్యచరణ సమితి)22 సంఘాల అభ్యర్థి పూల రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ..ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి జాక్టో అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఉపాధ్యాయులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత విద్యావ్యవస్థలో నెలకొని ఉన్న సి ఆర్ టి ల మినిమమ్ టైమ్స్ స్కేల్, రెగ్యులరైజేషన్ ను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని , గిరిజన సంక్షేమ శాఖలో ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ మాదిరిగా ఎంఈఓ, ఏటీడీఓ పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.గత ఎమ్మెల్సీ గా పనిచేసిన సమయంలో కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకి పది నెలలు జీతం ఇచ్చే సందర్భంలో 12 నెలల జీతాన్ని ఇప్పిచ్చానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాక్టో కో చైర్మన్ కల్లూరి జయ బాబు (ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు), రాష్ట్ర జాక్టో డిప్యూటీ సెక్రెటరీ జి రాములు (టి డబ్ల్యూ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కారం సర్వేశ్వరరావు,జిల్లా అధ్యక్షులు (టి డబ్ల్యూ టి యు), కలం సత్యనారాయణ, హీరలాల్, లక్ష్మణ్, కారం గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు చీరలు దుప్పట్లు ఇవ్వడం జరుగుతుంది. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సెయింట్ జోసఫ్ కో కేథడ్రల్ చర్చ్ విచారణ గురువులు శ్రీ తెలపనేని అంతోని ఈ యొక్క కార్యక్రమాన్ని ఖమ్మం పితాధిపతులు శ్రీ సగిలి ప్రకాష్ సూచన మేరకు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ అంతోని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సహాయం చేయటం అనేది క్యాథలిక్ చర్చి నందు వస్తున్న సంప్రదాయం. ఏసు జన్మదిన నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందదాయకము అని పేర్కొన్నా రు. అదేవిధంగా దేవాది దేవుని యొక్క కృపావరాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రెక్టెడ్ ఫాదర్ గువ్వల ప్రవీణ్, కమిటీ సభ్యులు చర్చి పెద్దలు పాల్గొన్నారు.

## తుంబూరు దయాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు (పెద్ద కూతురి కుమారుడు) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి గారు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్ననల్లబల్లిలో నూతన చర్చి ప్రారంభం



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం, చిన్ననల్లబెల్లి గ్రామంలో క్రిస్టమస్ పర్వదినములలో భాగంగా క్రైస్తవ కూటమి వారి ఆత్మీయ ఆహ్వానముమేరకు చిన్న నల్లబల్లి గ్రామంలో నిర్మించిన నూతన మందిరము( చర్చ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. సందర్భంగా మందిరము నిర్వాహుకులు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం ఆయనకు సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లంకా శ్రీనివాస రావు ( అబ్బులు), మట్ట వెంకటేశ్వరరావు( శివాజీ) పాయం వెంకటేష్ కుంజ శ్రీనివాస్ రావు, తోట రమేష్ కనితి సమ్మయ్య కోడి చంటి, లంక శివ, శ్రీధర్,మందిరము కమిటీ నిర్వహుకులు క్రైస్తవ ఆత్మీయ కుటుంబాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.